పాఠాలు సులభంగా అర్థమయ్యేలా..

- రెండు భాషల్లో పుస్తకాల ముద్రణ
- ఒకపక్క ఇంగ్లిష్.. మరోపక్క తెలుగు
- గతేడాది నుంచే అందుబాటులోకి
- తెలుగు మీడియం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం
- పేజీలు ఎక్కువగా ఉండడంతో రెండు భాగాలుగా విభజన



తరగతి గదిలో పాఠాలు చదువుతున్న విద్యార్థులు



రెండు భాషల్లో ఫిజిక్స్ పాఠ్యాంశం

హుజూరాబాద్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో పాఠాలు సులభంగా అర్థమయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యాంశాల రూపకల్పనలో ఏటా ఏదో ఒక మార్పు చేస్తూ బోధన పద్ధతులను తీర్చిదిద్దుతోంది. ఇందులో భాగంగానే నాలుగేళ్ల క్రితం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ప్రారంభమైంది. అయితే అప్పటి వరకు తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులకు ఇంగ్లిష్‌లో చదవడం కష్టమైంది. దీంతో ప్రభుత్వ విద్యార్థులు పాఠాలు అర్థం చేసుకోలేకపోతున్నారని విద్యాశాఖ అధికారులు గుర్తించారు. దీన్ని అధిగమించడానికి పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను ఒకపక్క ఇంగ్లిష్, మరోపక్క తెలుగులో ముద్రించి ఇవ్వాలని నిర్ణయించింది. గతేడాది ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు గణితం, ఫిజిక్స్, బయాలజీ, సాంఘికశాస్త్రం పాఠ్యపుస్తకాలు ఇంగ్లిష్, తెలుగులో ముద్రించి పంపిణీ చేసింది. ప్రతి పాఠాన్ని రెండు భాషల్లో ముద్రించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ఈ ఏడాది తెలుగు, ఇంగ్లిష్, హిందీ మినహా గణితం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం, భౌతిక, రసాయన శాస్త్రాలల్లోని మొత్తం చాప్టర్లను ఒక పేజీలో ఇంగ్లిష్, దాని పక్కనే మరో పేజీలో తెలుగు భాషల్లో ముద్రించారు. పేజీలు సంఖ్య పెరగడంతో పరిమాణం, బరువు ఎక్కువ అవుతుందని విద్యార్థుల సౌలభ్యం కోసం రెండు భాగాలుగా విభజించారు. మొదటి భాగం జూన్ నుంచి అక్టోబర్ వరకు ఎస్ఏ–1 పరీక్షల కోసం పార్ట్–1గా, రెండో భాగం నవంబర్ నుంచి మార్చి వరకు ఎస్ఏ–2 పరీక్షల కోసం(పార్ట్–2)గా విభజించారు. పాఠశాలలు పునఃప్రారంభమైన 12వ తేదీ నుంచే ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్నారు. పుస్తకాల కవర్ పేజీ ముద్రణ చాలా ఆకర్షణీయంగా ఉంది. పుస్తకాలల్లోని పాఠ్యాంశాలకు అనుగుణంగా రంగురంగుల బొమ్మలు చూడగానే పాఠం సారాంశం అర్థమయ్యేలా ముచ్చటగా ఉన్నాయి. దీనికి తోడు పాఠ్యపుస్తకాలల్లో ప్రతీ పాఠానికి క్యూఆర్ కోడ్ ఉంటుంది. దీనిని మొబైల్ ద్వారా స్కాన్ చేసి ఆ పాఠానికి సంబంధిచిన వీడియోలను వీక్షించవచ్చు. తద్వారా తెలుగు మీడియం నుంచి వచ్చిన విద్యార్థులు ఇంగ్లిష్ మీడియంలో సులువుగా చదివి రాణిస్తారని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. పాఠ్యపుస్తకాలను ద్విభాషల్లో ముద్రించడం విద్యార్థులకు చాలా ఉపయుక్తం, ఇంగ్లిష్ మీడియంలో వెనకబడిన విద్యార్థులు తెలుగులో చదివి అవగాహన పెంచుకొని రాణించేందుకు ఉపయోగపడుతుందని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు.

అర్థం కాకపోతే తెలుగులో చదవచ్చు



ఉపాధ్యాయులు ఇంగ్లిష్ భాషలో బోధించినప్పుడు అర్థం కాకపోతే విద్యార్థులు పక్క పేజీలో ఉన్న తెలుగులో చదివి అర్థంచేసుకోవడానికి పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయి. స్కూళ్ల ప్రారంభం రోజు నుంచే పాఠ్యపుస్తకాల పంపిణీ మొదలైంది.

– అనురాధ, హెచ్ఎం, చెల్పూర్

విద్యార్థులకు చాలా ఉపయుక్తం



పాఠ్యపుస్తకాలను ద్విభాషలో ముద్రించడంతో విద్యార్థులకు చాలా ఉపయుక్తంగా ఉంటుంది. ఇంగ్లిష్ మీడియంలో వెనకబడిన విద్యార్థులు తెలుగులో చదివి అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా చదువులో రాణించేందుకు ఉపయోగపడుతుంది.

– భూపతి శ్రీనివాస్, ఎంఈవో, హుజూరాబాద్



రామడుగు: కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారిపై వెదిర గ్రామ పరిధిలోని కోనరావుపేట బస్టాండ్ ప్రయాణికులు వినియోగించుకోకుండా తయారైంది. బస్టాండ్ చెత్తాచెదారంతో నిండిపోయింది. సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు వాపోతున్నారు. జీపీ సిబ్బందితోనైనా బస్టాండ్‌ను శుభ్రం చేయించి చిన్నపాటి మరమ్మతులు చేయిస్తే ప్రయాణికులకు ఉపయోగపడుతుందని ఆ దిశగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాజేశ్వరి, ఎంపీడీవో, రామడుగు, సెల్ నం : 9640333888

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

సుడా నిధులతో మహర్దశ



వీధి దీపాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

గన్నేరువరం: సుడా నిధులతో గ్రామాలకు మహర్దశ కలగనుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గుండ్లపల్లి క్రాస్‌రోడ్డులో రూ.35 లక్షల సుడా నిధులతో ఏర్పాటు చేసిన వీధిదీపాలను గురువారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌తో కలిసి ప్రారంభించారు. సుడా నిధులతో మానకొండూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. అడిగిన వెంటనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నారంటూ సుడా చైర్మన్‌ను కొనియాడారు. సుడా చైర్మన్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... సుడా పరిధిలోని గ్రామాలాభివృద్ధి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్‌రెడ్డి, బేతెల్లి రాజేందర్‌రెడ్డి, వంగల సత్తిరెడ్డి, ముల్కల మల్లేశం, తుమ్మనపల్లి శ్రీనివాస్‌రావు, మోరపల్లి రమణారెడ్డి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి





మాట్లాడుతున్న కమిషనర్ ఎండీ అయాజ్, సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు

జమ్మికుంట: సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ అన్నారు. గురువారం పాత మున్సిపల్ కార్యాలయంలో మెప్మా, ఆర్పీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మెప్మా ఆర్పీలు ప్రతి సమైఖ్య సమావేశాల్లో ప్రత్యేక అంశంగా డ్రై డే కార్యక్రమం చేర్చి పాతటైర్లు, కూలర్లు, కొబ్బరిబొండాల్లో నిలవ్వనీటిని తొలగించాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమల ఉధృతితో డెంగీ, మలేరియా వ్యాధులు రాకుండా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వికాస్, సీఎల్ఆర్పీలు మంజుల, జ్యోతి, టీఎల్ఎఫ్ ఆర్పీ సరళ, ఆర్పిలు పాల్గొన్నారు.

శంకరపట్నం: డయేరియా ప్రబలకుండా వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కంద్రం వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం డయేరియా నివారణపై అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలకు అవగాహన కల్పించారు. జూలై 31 వరకు ఐదేళ్లలోపు చిన్నారులు డయేరయాకు గురికాకుండా ఓఆర్ఎస్ ద్రావణం అందించాలని సూచించారు. పరిసరాలు, చేతులు శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులబారినపడమని పేర్కొన్నారు. ఎంపీడీవో కృష్ణప్రసాద్, ఎంపీవో ప్రభాకర్, సీహెచ్‌వో భాస్కర్, సూపర్‌వైజర్, పద్మ, అరుణ పాల్గొన్నారు.

24న ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు

కరీంనగర్‌స్పోర్ట్స్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో 24న ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్స్ ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గణపతి, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ తెలిపారు. అంతర్గాం మండలం టీటీఎస్ మైదానంలో జరిగే పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు, ఆధార్ కార్డు, వయసు ధ్రువీకరణ పత్రం, 4 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఫుట్‌బాల్ కిట్‌తో రావా లని సూచించారు. రాణించిన వారిని ఈనెల 28 నుంచి నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవుతారని వివరాలకు 9908839896, 9550903088 నంబర్లు సంప్రదించాలన్నారు.

నియామకం

గన్నేరువరం: మున్నూరుకాపు సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని ఖాసీంపేట కు చెందిన గంప మహేశ్ నియామకమయ్యారు. యూత్ రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొనగాల మహేశ్‌కు కృతజ్ఞతలు తెలిపాడురు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మున్నూరుకాపుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

ఉన్నతాధికారులకు శుభాకాంక్షల వెల్లువ



అదనపు కలెక్టర్ అశ్వినికి మొక్క అందిస్తున్న టీజీవో జిల్లా నేత కాళిచరణ్, సుధాకర్



మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో తహసీల్దార్ల సంఘం నేతలు

కరీంనగర్ అర్బన్: ఇటీవల బాధ్యతలు చేపట్టిన జిల్లా అదనపు కలెక్టర్ డా.అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డా.అశ్విని, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌ను వివిధ ఉద్యోగ సంఘాల నేతలు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్డీవో కుందారపు మహేశ్వర్, కలెక్టరేట్ ఏవో గడ్డం సుధాకర్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళిచరణ్‌గౌడ్, కార్యదర్శి అరవింద్‌రెడ్డి, కోశాధికారి నాగరాజు, సంయుక్త కార్యదర్శి సుధాకర్, ట్రెసా జిల్లా అధ్యక్షుడు నల్ల వెంకట్‌రెడ్డి, కార్యదర్శి పెద్ది విజయ్‌కుమార్, తహసీల్దార్లు కోడం కనకయ్య, రాజేశ్, రజిత, రాజేశ్వరి, నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ఇల్లందకుంట: మండలంలోని కనగర్తి గ్రామం పెద్దమ్మగుడి ఆలయం ఆవరణలో గురువారం బోరు బావి వేయించారు. కొన్నేళ్లుగా భక్తులు తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారు. ఎంపీ, కేంద్రహోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ ఎంపీ నిధులతో బోరువేయించి సమస్య పరిష్కరించారు. అలాగే పాతర్లపల్లి వైకుంఠధామం వద్ద బోర్‌వావి వేయించారు. బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, యువనాయకుడు మట్ట పవన్‌రెడ్డి సమస్యలు పరిష్కరించాలని ఇటీవల ఎంపీకి విన్నవించారు. వెంటనే స్పందించారని ఆయా గ్రామస్తులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

వీణవంక: మండలంలోని కనపర్తి గ్రామంలోని ఎల్లమ్మ గుడి వద్ద కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధులతో బోర్ బావి వేయించారని గ్రామ బీజేపీ నాయకులు పత్తికొండల్‌రెడ్డి, చిట్టిరెడ్డి కొండల్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా మండలంలోని నాయకులు పర్లపల్లి స్వామి, అల్లపురెడ్డి కొంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కుమార్, చేతి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, గౌడ కులస్తులు కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

కరీంపేటలో బీజేపీ రచ్చబండ

శంకరపట్నం: మండలంలోని కరీంపేటలో బీజేపీ నాయకులు గురువారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోదీ 11ఏళ్ల అమృతపాలన అందించారని ఎస్టీమోర్చా మండల అధ్యక్షుడు సారయ్య అన్నారు. పేదల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. రైతులు, పేదల సంక్షేమానికి కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాసమల్ల శ్రీనివాస్, రాజేశ్, గోపి శ్రీనివాస్, స్వామి, అజయ్, సదానందం, రాజు, శివాజీ పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

చొప్పదండి: పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

గంగాధర: మధురానగర్ చౌరస్తాలో మండలంలోని నాయకులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.

రామడుగు: మండల కేంద్రం, వెదిర బస్టాండ్ వద్ద రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరీశ్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం రుణమాఫీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

హుజూరాబాద్: నియోజకవర్గ వ్యాప్తంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ హాజరై కేక్ కట్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడతూ ప్రజల పక్షాన పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అనిఅన్నారు. అనంతరం పట్టణంలోని 15,17వ వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు.



హుజూరాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న వొడితెల ప్రణవ్

జమ్మికుంట: గాంధీ చౌరస్తాలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, అంబేడ్కర్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.

మానకొండూర్: మానకొండూర్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీంద్రచారీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.

రెవెన్యూ సదస్సులు



జమ్మికుంట: వినతిపత్రం ఇస్తున్న శ్రీకాంత్

రామడుగు: మండలంలోని వెదిర గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సు వేదికలా ఉపయోగపడడం జరుగుతుందని, అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ సూచించారు. సదస్సులో 224 మంది దరఖాస్తులు వచ్చాయన్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా గ్రామ పరిధిలో రైతులు కోల్పోతున్న భూములను ఆర్డీవో పరిశీలించారు.

జమ్మికుంట: రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వెంకట్‌రెడ్డి అన్నారు. అబాది జమ్మికుంట క్లస్టర్ రైతు వేదికలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. భూ సమస్యలపై 415 దరఖాస్తులు వచ్చాయన్నారు. భూ సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్‌కు సామాజిక కార్యకర్త శ్రీకాంత్ వినతి పత్రాన్ని అందజేశారు.

మానకొండూర్: భూ సమస్యలపై ప్రజలు అవగాహన ఉండాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ అన్నారు. మద్దికుంట, వన్నారం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూమి కొనుగోలు చేసిన తర్వాత వెంటనే రెవెన్యూ రికార్డుల్లో వచ్చే విధంగా చూసుకోవాలని, పట్టాదారుడిగా రికార్డుల్లో నమోదయితే అన్నీ హక్కులు ఉంటాయన్నారు. ఆర్ఐలు రాములు, ప్రీతి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో మహేశ్వర్

శంకరపట్నం: కేశవపట్నం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో 122 దరఖాస్తులు వచ్చినట్లు ఆర్ఐ బాలకిషన్ తెలిపారు.

మంత్రి పరామర్శ

రామడుగు: మండలంలోని చిప్పకుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులుగౌడ్ తండ్రి పర్శరాంగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం సాయంత్రం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకారపు భాస్కర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజీ హరీశ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అదృశ్యం కేసు

శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లికి చెందిన వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన మహిళ ఈ నెల10న ఇంటినుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ లభించికపోవడంతో భర్త రాజు ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

చికిత్స పొందుతూ మృతి

వీణవంక: మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన వివాహిత ఆరెపల్లి అనూష (26) చికిత్స పొందుతూ మృతిచెందింది. పోలీసుల తెలిపిన వివరాలు... స్టేషన్‌ఘన్‌పూర్ మండలానికి చెందిన ఆరెపల్లి అనిల్‌కుమార్‌తో 2023లో అనూషకు వివాహమైంది. వీరికి పదినెలల పాప ఉంది. కొంత కాలంగా తల్లిగారింట్లో ఉంటోంది. అత్తాగారింటికి వెళ్లడం ఇష్టం లేక ఈ నెల 15న దోమల మందు తాగింది. కుటుంబ సభ్యులు 108లో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. తండ్రి నర్సయ్య ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

నేత్రదానం

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన ఒడ్నాల సత్తమ్మ(70) గురువారం మృతిచెంది. పెద్దపల్లికి చెందిన సదాశయ ఫౌండేషన్‌కు కుటుంబ సభ్యులు సత్తమ్మ నేత్రాలను దానం చేశారు. ఫౌండేషన్ మహిళా అధ్యక్షురాలు కవిత కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. నేత్రదానంతో చూపును ప్రసాదించిందని గ్రామస్తులు కొనియాడారు.

దరఖాస్తుల ఆహ్వానం

జమ్మికుంట: పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో తాత్కాలికంగా నైట్ వాచ్‌ఉమెన్‌కు 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఏఈవో హేమలత గురువారం ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై, నలభై ఏళ్లలోపువారు జమ్మికుంట మండలానికి చెందినవారు అర్హులని, సెక్యూరిటీ ట్రైనింగ్ తీసుకున్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తిగలవారు వివరాలకు జమ్మికుంట ఏంఈవో కార్యాలయం సంప్రదించాలని సూచించారు.

అప్రమత్తంగా ఉండాలి

శంకరపట్నం: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేశవపట్నం ఎస్సై శేఖర్‌రెడ్డి సూచించారు. యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిస కావొద్దన్నారు. దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న క్యాదాసి ప్రభాకర్

కరీంనగర్: నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాదాసి ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కరీంనగర్ నగరంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు నిబంధనలకు వ్యతిరేకంగా పార్కింగ్ స్థలాలు, ఆట స్థలాలు లేకుండా విద్యాహక్కు చట్టాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద ప్రజల రక్తాన్ని పీల్చుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్ర కార్యదర్శి మీసాల సాయిలు, జిల్లా ప్రధాన కార్యదర్శులు మైసాని మనోహర్, మానాల నారాయణ, చామనపల్లి చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు గండి గణేశ్, తాటిపల్లి జంపన్న, నేరెళ్ల రవి, ఓరుగంటి మధు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జూనియర్ కాలేజీల్లో మౌలిక వసతులు కల్పించాలి



మాట్లాడుతున్న వెంకటేశ్, నాయకులు

జమ్మికుంట: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేశ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. అధిక ఫీజులు వసూల్ చేస్తున్న ప్రైవేటు కళాశాలలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి విష్ణు, మండలంలోని నాయకులు జగదీశ్, శ్రీకాంత్, రమేష్, బన్నీ,మణి, భారత్, గణేస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

డిక్షనరీలు పంపిణీ



డిక్షనరీలు అందజేస్తున్న ఎంఈవో రాములు

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9, 10వ తరగతి విద్యార్థులకు గురువారం హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, రిటైర్డ్ టీచర్ గంగిశెట్టి జగదీశ్వర్ డిక్షనరీలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రాములు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ... విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం సీహెచ్.వేణు, ఉపాధ్యాయులు సత్యం, సమ్మిరెడ్డి, సురేష్, రామకృష్ణ, శంకర్, రాధికరాణి, సుధాకర్, ఐలయ్య, లక్ష్మణాచారి, పరమేశ్వర్, విశ్వతేజ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు కంటిపరీక్షలు



కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

మానకొండూర్: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు బీఆర్ఎస్‌కే వైద్య బృందం గురువారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించింది. కంటిచూపును కాపాడుకునే విధంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అరుణ, పద్మ, విజయ, నిర్మల పాల్గొన్నారు.


యోగాసనాలపై విద్యార్థులకు అవగాహన



యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

జమ్మికుంట: పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల, పాఠశాలలో గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆయూష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో యోగాసానాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వైద్య శిబిరం ఏర్పాటు చేసి వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆయూష్ మెడికల్ ఆఫీసర్ డా.రవీందర్‌రావు మాట్లాడుతూ.. కీటక జనిత వ్యాధులపై అవగాహన, వ్యక్తిగత పరిశుభ్రత, జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో వంశీకృష్ణ, సంధ్యారాణి, ఎల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ నదియాపార్వీన్, హెల్త్ సూపర్‌వైజర్స్ అరుణ, యోగా శిక్షకులు శ్రీని వాస్, సత్యసాయి, వైద్య సిబ్బంది టీచర్లు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట శ్రీమానసాదేవి అమ్మవారిని కరీంనగర్‌కు చెందిన పిన్నింటి అశోక్‌కుమార్‌రేణుకాదేవి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి గురువారం దర్శించుకున్నారు. అమ్మవారికి రూ.లక్ష పదకొండు రూపాయలతో పాటు గ్రాము బంగారం విరాళంగా ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతలను సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, సాయిని చొక్కయ్య, కర్నె చంద్రయ్య, భక్తులు పాల్గొన్నారు.